RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 93 పేజీలు - 08 ఆదివారం 01 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

---

- ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు
- పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి
- ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే
- పాత పద్ధతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే
- ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి
- నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లీయర్ చేయాల్సిందే
- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ
- ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్



# ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 28:** సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి.. మిగతా2లో...

## వేట్లపాలెం బాణసంచా తయారీ పరిశ్రమలో

# భారీ పేలుడు

### పేలుడు ఘటనలో 20మంది మృతి...పలువురికి గాయాలు

- సామర్లకోట సమీపంలోని వేట్ల పాలెం వద్ద ఘటన
- పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ
- 5 కి.మీ వరకు పేలుడు శబ్దాలు వ్యాప్తి
- రంగంలోకి దిగిన రెండు ఫైర్ ఇంజన్లు
- పేలుడు ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి
- సహాయక చర్యలపై అధికారులకు ఆదేశాం
- ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు 20లక్షల చొప్పన సాయం





**తొలి అక్షరం/కాకినాడ,ఫిబ్రవరి 28:** కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 21కు చేరింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మరో 9మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు.అయితే, వేట్లపాలెంలో బాణసంచా ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో వేట్లపాలెం చేరుకున్నారు. బాణసంచా పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పేలుడు ఘటన తీరును అధికారులు సీఎంకి వివరించారు. ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మిగతా2లో...



## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

- టీచర్ల జీతలు తగ్గించాలని సూచిస్తారా..?
- విద్యారంగ అభ్యున్నతికి ఒక్క సిఫార్స్ ఏదీ..?
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** ఇటీవల సిఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని మిగతా2లో...

## ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి


- 40మంది మృతి చెందినట్లు సమాచారం
- చాలామందికి గాయాలు..కొందరి పరిస్థితి విషమం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 28:** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలుసంయుక్త దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలోనే హోర్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని ఓ బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో 40 మంది మృతి చెందినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 45 మంది గాయపడినట్లు తెలిపింది. మిగతా2లో...

## దేశవ్యాప్తంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్..

- ప్రారంభించిన ప్రధాని మోదీ



**తొలి అక్షరం/రాజస్థాన్,ఫిబ్రవరి 28 :** ఇవాళ దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిలోమా వైరస్‌ని కట్టిడిచేసే వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రధాని నరేంద్రమోదీ శనివారం రాజస్థాన్ లోని అజ్మేర్‌లో నగరంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తోపాటు, నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా కేంద్రం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో మిగతా2లో...

## కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి

- గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు నిర్మాణాలు
- హరీష్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వ వివరణ



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** కోకాపేట్ నియోపోలిస్‌లోని శారదా పీఠం భూముల వ్యవహారంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు సంధిం చారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందిం చింది. వ్యాఖ్యలపై మిగతా2లో...

## మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

- వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం
- 44మందికి 5 లక్షల చొప్పన సాయం అందచేత
- సచివాలయంలో బాధిత కటుంబాలకు నేరుగా చెక్కులు
- ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్


2లో

## పామాయిల్ రైతులకు శుభవార్త

- టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర
- 15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ది
- పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఆయిల్ ఫెడ్ ఫాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత మరియు వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మిగతా2లో...

# ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ప్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి..పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి..సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించు కోవాలి నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి..మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది.జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే. జూన్ 2 తెలంగాణ కు పండుగ..పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి.మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి పాల్గొనాలి..మినహాయింపు లు ఉండవు శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు.ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు.

# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

**కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర**

**ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ**

**తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర**




**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికె ట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొన సాగనున్న ది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిట ళు ,, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండను న్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు. ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది.దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం.వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోటి÷బుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం.కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.ఆ వైరస్‌ను అంతం చేయడానికే... ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించుకున్నాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం.

# మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 28:** మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకుపంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నతుల్బఖీలోచేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దలకేఅప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ నెల ముస్లింలకు చాలా పవిత్రమైనదని..అంతా కలిసి మెలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

# మీ ప్రభుత్వంపై తిరగబడండి

**మీకు అండగా మా సైనిక శక్తి ఉంటుంది**

**ఇరాన్ ప్రజలకు ట్రంప్ సందేశం**

**తొలి అక్షరం/వాషింగ్టన్,ఫిబ్రవరి 28 :** అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై చేపట్టిన దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. ఎన్ని హెచ్చరికలు చేసినా అణుకేంద్రాల పునర్నిర్మాణం, క్షిపణులను అభివృద్ధి చేస్తుండటంతో ఇరాన్‌పై భారీ సైనిక చర్య చేపట్టామని ప్రకటించారు. ఇరాన్ ప్రజలకు బహిరంగంగా తొలిసారి కీలక సందేశం ఇచ్చారు. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న ఇరాన్ ప్రజలకు ఇది విముక్తి కల్పించే సందర్భమని అన్నారు. 'ఇరాన్ ప్రజలకు విముక్తి కలిగించే సందర్భం వచ్చింది. తరతరాలకు మీకు లభించే ఏకైక గొప్ప అవకాశం ఇదే కావచ్చు. అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా నిలుస్తుంది. మేము పని పూర్తి చేసే సమయానికి మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోవాలి' అని ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇరాన్ భద్రతా దళాలను ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే వారు ఆయుధాలు విడిచిపెట్టాలని, అలాచేస్తే వారికి రక్షణ కల్పిస్తామని, తిరగబడితే మరణం తప్పదని హెచ్చరించారు. ఈ చారిత్రక ఘట్టంలో ఇరాన్ ప్రజలకు అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా ఉంటుందన్నారు. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడు ఈ తరహాలో స్పందించేందుకు ముందుకు రాలేదన్నారు. కాగా, 'ఆపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు క్షిపణి దాడులు జరిగింది. ఈ దాడులలో రాజధాని నగరమైన టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు దద్దరిల్లాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో దాడులు జరగడంతో కలకలం రేగింది. ఇరాన్ ప్రతిదాడికి దిగొచ్చంటూ ఇజ్రాయెల్ తన పౌరులను హెచ్చరించింది. ముందస్తుగా ఇరాన్, ఇజ్రాయెల్‌లు తమ గగనతలాలను మూసివేశాయి. మరోవైపు, ఇరాన్‌లోని భారతీయ పౌరులకు అక్కడి ఇండియన్ ఎంబసీ కీలక సూచనలు చేసింది. అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని, ఇళల్లోనే ఉండాలని సూచించింది. అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కోరింది.




# వేట్లపాలెం బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు, బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని మాటిచ్చారు. అలాగే మృతుల కుటుంబాల పిల్లల విద్య బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. వారి చదువు పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని ఖర్చులనూ భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ఎంత ఖర్చయినా మెరుగైన వైద్యం అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఆర్డీవో, డీఎస్పీ, అగ్నిమాపక శాఖాధికారి, కార్మిక శాఖ అధికారులను సస్పెండ్ చేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బాధ్యతల నిర్వహణలో విఫలమైన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన బాణసంచా వ్యాపారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు అందజేస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గత ఏడాది కొమరపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటన తర్వాత ప్రభుత్వం ఒక ప్రత్యేక పాలసీ రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ పాలసీని పూర్తిగా అమలు చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. బాధితుల పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.సిఎం వెంట హోంమంత్రి అనిత, బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఉన్నారు.

# దేశవ్యాప్తంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్..

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా దేశమంతటా 14 సంవత్సరాల లోపు వయస్సున్న బాలికలకు 'గార్డాసిల్' అనే టీకాను ఉచితంగా ఇస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, స్కూళ్లలో ఈ టీకాలు వేస్తున్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పీవీ టైప్ 16, 18తోపాటు టైప్ 6, 11 రకాల నుంచి కూడా రక్షణ కల్పిస్తుందని కేంద్రం తెలిపింది.

# ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ పారామిలిటరీ 'ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్'కు ఈ ప్రాంతంలో స్థావరం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ ఘటనపై ఇంకా స్పందించలేదు. సదరన్ ఇరాన్?లోని మినాబ్ సిటీలో ఉన్న ఒక ఎలిమెంటరీ గర్ల్స్ స్కూల్‌పై ఇజ్రాయెల్ బాంబులేసింది. ఈ దాడిలో 40 మంది విద్యార్థినులు చనిపోయారు. చాలా మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మినాబ్ సిటీ ఈ బాంబు దాడులతో వణికిపోయింది. మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాల సమయంలో ఈ ఘటన జరిగింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలను కూడా ఇరాన్ టార్గెట్ చేసింది. సౌదీ అరేబియా, అబుదాబితో సహా 8 దేశాలపై ఇరాన్ మిస్సైల్స్‌తో అటాక్ చేస్తుండటంతో యూఏఈ, బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలు భయంతో వణికిపోతున్నాయి. బెహ్రయిన్‌లోని అమెరికా మిలటరీ బేస్‌పై ఇరాన్ బాంబు దాడులు చేసింది. ఈ దాడి దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఖతార్ రాజధాని దోహాలో కూడా రెండు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు ఖతార్ రక్షణ శాఖ ధృవీకరించింది. ఇదిలా ఉండగా.. బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలపై ఇరాన్ అటాక్స్‌ను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది.

# ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముందని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు.ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం శనివారం క్లారిటీ ఇచ్చింది. నియోపోలిస్‌లో జలమండలికి అదనంగా 3.95 ఎకరాల భూమి కేటాయింపు చేసినట్లు వివరించింది. ఇప్పటికే ఉన్న 8.75 ఎకరాలు ఎంబీఆర్, ఈఎల్ఎస్ఆర్ ల నిర్మాణానికే సరిపోతాయని స్పష్టం చేసింది. ఓహెచ్‌టీ, సైట్ ఆఫీస్, మెయింటెనెన్స్ కోసం అదనపు భూమి అవసరమని జలమండలి ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని గుర్తు చేసింది. 592 మీటర్ల ఎత్తులో భూభాగం – గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అనుకూలమని ప్రభుత్వం స్పష్టం చేసింది. పంపింగ్ అవసరం లేకుండా నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుందని స్పష్టత ఇచ్చింది. బోజగుట్ట రిజర్వాయర్‌కు గోదావరి జలాల గ్రావిటీ సరఫరా చేస్తామని వివరించారు. తద్వారా ఓల్డ్ సిటీ, షేక్‌పేట్, రెడ్ హిల్స్, మెహిదీపట్నం ప్రాంతాలకు లాభం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది.అంతేకాకుండా కరెంట్ ఛార్జీలు భారీగా ఆదా అవుతాయని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇక గోదావరి ఫేజ్– ప్రాజెక్ట్ ద్వారా అదనంగా 300 ఎంజిడి నీటి తరలింపు లక్ష్యంగా నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# పామాయిల్ రైతులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ12534 /– ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ21546/– పెరగడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్ పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో నూతన టెక్నాలజీతో కొత్త యంత్రాలు ఏర్పాటు చేయడం మరియు ఉన్న యంత్రాలను అధునికరించడం వల్ల ఆయిల్ పామ్ గెలల నుండి వచ్చే నూనె రికవరీ శాతం టన్నుకు 20.01 శాతముకు పెరగడం వల్ల టన్నుకు ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రివర్యులు తెలిపారు.

## నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్‌ని పరామర్శించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

● మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి.



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 28:** అన్న జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ఇటీవల ప్రమాదవశాత్తు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ కీ కాలుకీ గాయం కాగా వారిని పరామర్శించిన, టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి , కోశాధికారి కొల్లి సుబ్బారెడ్డి పి ఎస్ ఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,ఆంధ్ర జ్యోతి పత్రిక విలేకరి గిరగాని శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి,కొత్తపల్లి రత్నం, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు మధుకర్ రెడ్డి, తొపనపల్లి కాంగ్రెస్ నాయకులు జానీ వర్రే సూరయ్య, బండారు రమేష్ కక్కెర్ల రాజు,ఎస్.కె పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల ఎన్నుకోబడిన నూతన సర్పంచ్‌లకు జనరల్ ఒరింటేషన్ ట్రేనింగ్ పూర్తి

● నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ● ధ్రువీకరణ పత్రం అందుకున్న చెరువు ముందు తండా సర్పంచ్ కున్సోత్ మంగమ్మ - శ్రీనివాస్.







**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణభివృద్ధి సంస్థ వారు ఏర్పాటు చేసిన నూతన సర్పంచ్ లకు గంగాదేవి పల్లి లో ఒరియేంటేషన్ శిక్షణ కార్యక్రమం 5 రోజుల నుండి జరుగుతున్న నేపథ్యంలో శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది.కావున నూతన సర్పంచ్ శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రం అందుకున్న చెరువు ముందు తండా సర్పంచ్ కున్సోత్ మంగమ్మ- శ్రీనివాస్, చంద్రుగొండ సర్పంచ్ బక్కి కవిత,అప్పలరావు పేట సర్పంచ్ ఉడుగుల అశోక్ సాయిరెడ్డి పల్లి సర్పంచ్ బండారుపెల్లి వినయకుమారి,బంజర్ పల్లి సర్పంచ్ భూక్యా రమేష్ రాథోడ్,పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సమ్య బానోత్ రవికుమార్ బాధవత్ సూర్య అలంకానిపేట సర్పంచ్ రాంపెల్లి నిరోషా,పనికర సర్పంచ్,కొల లక్ష్మణ్ వివిధ గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## జీవవైవిద్యాన్ని మార్చేదే సైన్స్..

- సెయింట్ థెరిస్సా హై స్కూల్‌లో జాతీయ సైన్స్ డే వేడుకలు
- సెయింట్ థెరిస్సా ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ చల్లా మమత- యాకూబ్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది . ఆధునిక ప్రపంచంలో శాస్త్ర విజ్ఞానం మానవ జీవన విధానాన్ని సమూలంగా మార్చేస్తుందని, సెయింట్ థెరిస్సా విద్యాసంస్థల అధినేత చల్లా యాకూబ్ రెడ్డి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్ లావణ్య,ప్రశాంతి, గణేష్ అఖిల,ప్రభావతి,ముత్తినేని రమేష్,మాలోత్ దేవేందర్ నాయక్, ఊడుగుల శ్రీకాంత్ లు పాల్గొన్నారు. ఈ జాతీయ సైన్స్ దినోత్సవం లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎం, ప్రణీత మరియు చాతుర్య, మాళవిక,సనైతిక లకు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను నెక్కొండ మండల ఎంఈఓ భూక్య రవికుమార్ చే బహుమతి ప్రధానోత్సవం జరిగింది.

## ఇఫ్తార్ విందు కార్యక్రమం





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 28:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ మోటే రమేష్ మైనార్టీ కాలనీలోని అర్ ఫాత్ మసీదులో ఇఫ్తార్ విందు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి రామన్నపేట సర్పంచ్ సత్యనారాయణ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జమీరుద్దీన్ మండల నాయకులు వనం చంద్రశేఖర్, కాంగ్రెస్ మండల నాయకులు ఎండి అక్రమ్, వార్డు సభ్యులు బండ లింగస్వామి, ఎండి అంజాద్, కొమ్ము రామస్వామి, మోటే మహేష్, గొరిగే శేఖర్, మైనార్టీ నాయకులు మీర్జా అస్లాం బేగ్, మీర్జా ఇనాయత్ బేగ్, అహ్మద్ అలీ, ఎండీ అలీం తదితరులు మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## శాస్త్ర విజ్ఞానంతో మారుతున్న జీవన విధానం

● మోంటిస్సోరి హైస్కూల్‌లో వైభవంగా జాతీయ సైన్స్ డే




**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మోంటిస్సోరి హైస్కూల్లో శనివారం జాతీయ సైన్స్ డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఆధునిక యుగంలో శాస్త్ర విజ్ఞానం మానవ జీవితాన్ని అన్ని రంగాల్లో ప్రభావితం చేస్తూ జీవన విధానాన్నే మార్చిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్త మధుకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సైన్స్ ప్రదర్శనలు, పోటీ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరస్పాండెంట్ తాటిపర్తి అంజన్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలో శాస్త్ర విజ్ఞానం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడానికి సి.వి. రామన్ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. విద్యుత్, సమాచార సాంకేతికత, వైద్య రంగం, అంతరిక్ష పరిశోధనల వంటి కీలక రంగాలన్నీ శాస్త్ర విజ్ఞానం ఫలితాలేనని తెలిపారు. శాస్త్రం ప్రశ్నించే మనస్తత్వాన్ని పెంపొందించి, తార్కిక ఆలోచనలకు దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే సైన్స్‌పై ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్తులో దేశ అభివృద్ధికి దోహదపడే శాస్త్రవేత్తలుగా ఎదుగుతారన్నారు. శాస్త్ర విజ్ఞానాన్ని కేవలం తెలుసుకోవడమే కాకుండా, సమాజ ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. శాస్త్రం ఉన్నచోటే ప్రగతి, శాస్త్రం ఉన్నచోటే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరీ డాక్టర్ ఆర్. ఆనంద రావు, సీనియర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని నెక్కొండ ప్రాథమిక పాఠశాల యందు స్వయం పరిపాలన దినోత్సవం

● ప్రధానోపాధ్యాయులు బి,జాన్ నాయక్



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 28:** ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి, జాన్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల విద్యాశాఖధికారి రవికుమార్, మాట్లాడుతూ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వల్ల విద్యార్థులలో స్వయం క్రమశిక్షణ, స్వయం సామర్థ్యంలు, ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం పెరుగుతుందని ఆయన అన్నారు. తర్వాత నెక్కొండ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీదేవి, మాట్లాడుతూ చిరుప్రాయం నుండే విద్యార్థులలో ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం పెరుగుతుందని, ఉపాధ్యాయ వృత్తిలో ఉండే ఇబ్బందులు స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులు తెలుసుకుంటారని ఆమె అన్నారు . తదనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల హెడ్మాస్టర్ జాన్ నాయక్ గారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్య అభ్యసిస్తూ భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తూ ఉపాధ్యాయ వృత్తికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పి సి చైర్మన్ వినోద,మరియు డిఇఓగా హర్షకుమార్, ఎంఈఓ గా స్వాతి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ గా సారిక, హెడ్ మాస్టర్ గా వెన్నల, ఉపాధ్యాయులుగా సన,శ్రీనిక, మౌనిక,శ్రావణి, లోహిత్, హనీ, తన్మయి,అద్విక్ అంశు పీఈటి లుగా సాత్విక్, అరుణ్ కుమార్, అర్జున్, విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి, మాలతి, కుమార్ రెడ్డి , బద్రు మరియు రాజేందర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో.. మోత్కూల గూడ బీరప్ప స్వామి దేవాలయంకు ట్రాన్స్ఫార్మర్ బిగింపు

ఏళ్ళ తరబడి ఉన్న విద్యుత్ సమస్య తీర్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 28:** గ్రామంలో ఆధ్యాత్మిక భావనను పెంపొందించాలని సదుద్దేశంతో గ్రామస్తుల సహకారంతో మోత్కూల గూడ గ్రామంలో శ్రీ బీరప్ప స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దేవాలయ ప్రాంగణంలో తరచుగా విద్యుత్ సమస్యతో సతమవుతున్న గ్రామస్తులు ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ దృష్టికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జెట్ట మహేందర్ తీసుకెళ్లగా వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపారని మోత్కులకు కూడా గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా నందిగామ మోత్కూల గూడ గ్రామంలో వెలసిన ప్రాచీన ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఆలయం ప్రాగణంలో విద్యుత్ సరఫరా కొరత ఇబ్బందిగా ఉందని, కాంగ్రెస్ యువ నాయకుడు జెట్ట మహేందర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే స్పందించి శ్రీ బీరప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు కలుగద్దని ఆలయ ప్రాగణంలో నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయించారు. ఎన్నో సంవత్సరాల తరబడి వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో స్థానిక నాయకుల సహకారంతో సమస్య పరిష్కారం దిశగా వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. తమ దేవాలయంలో విద్యుత్ వెలుగులు నింపబోతున్నందుకు ఎమ్మెల్యే శంకరయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ డే వేడుకలు





**తొలి అక్షరం /మేడిపల్లి/ ఫిబ్రవరి 28:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యార్థులు పలు రకాల సైన్స్ ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించారు. భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ ప్రాభవాన్ని, సైన్స్ యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ. రాజెందర్ మన నిత్యజీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను రాబోయే రోజుల్లో సైన్స్ కు ఉన్న ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను తిలకించిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందనలు తెలపడంతో పాటు ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు

## ఈటెల రాజేందర్‌కు ఆహ్వాన పత్రిక అందజేత



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 28:** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో గెలిచిన కార్పొరేటర్లు, చైర్మన్,వైస్ చైర్మన్,మేయర్ లకు మార్చి 15న హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కప్పల(పరిటాల)రవి తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికి హాజరుకావాలని బిజెపి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. పంజాల శ్రవణ్ గౌడ్, బోయపల్లి లింగస్వామి గౌడ్,కొంపల్లి శ్రీనివాస్ గౌడ్,పంతంగి వెంకన్న గౌడ్, పంజాల లోకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తార్కికంగా ఆలోచించడమే సైన్స్.. సైన్స్ ఉంటే జ్ఞానం ఆలోచన శక్తి

● ఘనంగా క్రాంతి హై స్కూల్ చంద్రగొండలో జాతీయ సైన్స్ దినోత్సవం ● క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్






**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 28:** వరంగల్ జిల్లాను నెక్కొండ మండల కేంద్రంలోని క్రాంతి హై స్కూల్ చంద్రుగొండ లో విద్యార్థుల ప్రతిభా పాటవాళ్ళతో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతి విద్యార్థి ఒక్కొక్క ఎగ్జిబిట్స్ తో సైన్స్ యొక్క ప్రాముఖ్యత సైన్స్ యొక్క గొప్పతనాన్ని వివరించడం జరిగింది. ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులకు కాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్ ప్రశంసించడం జరిగింది. పాఠశాల విద్యార్థుల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. సైన్స్ యొక్క ప్రాముఖ్యతను జీవవైవిద్యాన్ని ప్రస్తుతం ఉన్న ఆధునిక సమాజంలో మూఢనమ్మకాలను,దైవాన్ని,నమ్మకుండా తార్కక తత్వాన్ని విద్యార్థిని,విద్యార్థులలో బోధించాలని వివరించడం జరిగింది.



## విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న 50 మంది టీచర్లకు నోటీసులు జారీ చేసిన డీఈవో



**తొలి అక్షరం/ ఏన్కూర్ ఫిబ్రవరి 28:** ఖమ్మం జిల్లాలో జీతాల కోసం పనిచేస్తూ ఉద్యోగ బాధ్యతను పక్కకు పెడుతున్న ఉపాధ్యాయులపై డీఈవో చైతన్య జైని చర్యలకు ఉపక్రమిస్తున్నారు. పాఠశాలకు లేటుగా వెళుతున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం పెంచే విధంగా డీఈవో పనిచేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన 50 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులపై డీఈవో చైతన్య జైని శుక్రవారం చర్యలు చేపట్టారు. కారణం లేకుండా గైర్హాజరైన 24 మందికి అనుమతి లేకుండా ఓడీ పేరుతో గైర్హాజరైన 14 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దెందుకూరు జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడిపై ఫిర్యాదుల నేపథ్యంలో నోటీసులు జారీ చేశారు. ఏన్కూరు ఎంపీపీ స్కూల్ హెచ్ఎంను సస్పెండ్ చేశారు.

## కలెక్టర్‌ను కలిసిన దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఫిబ్రవరి 28:** జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ను దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్ ఆధ్వర్యంలో కలిశారు. జిల్లాకు బదిలీపై వచ్చిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ను శనివారం జిల్లా కేంద్రంలోని సంయుక్త కలెక్టరేట్ కార్యాలయ ంలో ని కలెక్టరేట్ చాంబర్లో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు సిరిపంగి నాగేశ్వరరావు, ఇసంపెల్లి సాయికుమార్, చింతకుంట్ల యాకాంబ్రం,ధర్మారపు శ్రీను, కొత్తపల్లి కిషోర్, వల్లందాస్ సుధీర్, తదితరులు ఉన్నారు.

## సైన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



**తొలి అక్షరం/ములుగు ఫిబ్రవరి 28:** నేషనల్ సైన్స్ డే సందర్భంగా బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ లో నిర్వహించిన సైన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఈరోజు ములుగు మున్సిపల్ పరిధిలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర గల బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాం కు ముఖ్య అతిథిగా హాజరై న ములుగు మున్సిపల్ చైర్మన్ శ్రీమతి చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే సైన్స్ పై అవగాహన పెంచుకొని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా గొప్ప లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ప్రయాణించాలని అన్నారు. చదువుతోపాటు సంస్కారం కూడా చాలా ముఖ్యమని తెలియజేశారు. అనంతరం స్కూల్ యాజమాన్యం ములుగు మున్సిపల్ చైర్మన్ శ్రీమతి చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి గారిని మర్యాదపూర్వకంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ వేర్ అధికారి జయదేవ్ గారు, ములుగు మున్సిపల్ 4వ వార్డ్ కౌన్సిలర్ గుంటోజు పావని నిరంజన్ చారి,పాఠశాల చైర్మన్లు నరేష్,సంతోష్ పాఠశాల ప్రిన్సిపల్ నరహరి, సైన్స్ టీచర్స్ విజయ్, ఇస్రత్ పాషా, కళ్యాణి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జీవన విధానాన్ని మార్చేసిన సైన్స్...

● అప్పలరావుపేట హైస్కూల్‌లో ఘనంగా సైన్స్ డే వేడుకలు.



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నేటి ఆధునిక ప్రపంచంలో శాస్త్ర విజ్ఞానం మానవ జీవన విధానాన్ని సమూలంగా మార్చేసిందని నెక్కొండ మండలం అప్పలరావుపేట జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కొండపర్తి రవీందర్ అన్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, బయో సైన్స్ ఉపాధ్యాయురాలు మిట్టపల్లి గీత ఆధ్వర్యంలో ఉదయం విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్, మధ్యాహ్నం సైన్స్ క్విజ్, సైన్స్ రంగవల్లుల పోటీ, ప్రయోగ ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు. నోబెల్ బహుమతి గ్రహీత సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వివిధ కార్యక్రమాలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ దేశంలో సైన్స్ దిశ దశను ఎల్లలు దాటించిన ఘనత ప్రఖ్యాత శాస్త్రవేత్త సి వి రామన్ కే దక్కుతుందన్నారు. విద్యుత్, సమాచార సాంకేతికత, వైద్య రంగం, అంతరిక్ష పరిశోధనలన్నీ శాస్త్ర ఫలితాలేనన్నారు.. శాస్త్రం ప్రశ్నించే తత్వాన్ని పెంచి, తార్కిక ఆలోచనలను అభివృద్ధి చేస్తుందన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే సైన్స్ పై ఆసక్తి పెంచుకుంటే, భవిష్యత్తులో దేశ అభివృద్ధికి దోహదపడే శాస్త్రవేత్తలుగా ఎదుగుతారన్నారు. శాస్త్ర విజ్ఞానాన్ని అర్థం చేసుకోవడం మాత్రమే కాకుండా, దాన్ని సమాజ హితానికి ఉపయోగించడం ఎంతో అవసరమన్నారు. శాస్త్రం ఉన్నచోటే ప్రగతి, శాస్త్రం ఉన్నచోటే అభివృద్ధి ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్ , రవీంద్రనాథ్, గీత ,యాకయ్య, భూలక్ష్మి ,వెంకట్రాజం దయాకర్ ,రమేష్ ,సునీత తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదిలోనే భావి భారత శాస్త్రవేత్తలకు పునాదులు








**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 28:** తరగతి గదులలోనే భావి భారత శాస్త్రవేత్తలకు పునాదులు వేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రహత్ ఖానమ్ అన్నారు. మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రహత్ ఖానమ్, గ్రామ సర్పంచ్ గరిక సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో నిండుకున్న నేటి విజ్ఞానానికి భారతీయ విజ్ఞానమే మూలాధారం అని కొనియాడారు. నేటి విద్యార్థులే రేపటి తరానికి విజ్ఞానవేత్తలు అని, విద్యార్థులు సృజనాత్మకతను శాస్ర విజ్ఞానం పట్ల ఆసక్తి ని పెంపొందించుకోవాలని వారు సూచించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ అంశాలకు సంబంధించిన ప్రయోగాలను తిలకించి వాటిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోట్ రమేష్, పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి, డైరెక్టర్ జెల్ల వెంకటేష్, సైన్స్ ఉపాధ్యాయులు మురళి, మల్లేష్, శ్రావణి, ఎస్ ఉమారాణి, ఏ. మమత, శ్వేత, ఉపాధ్యాయులు రషీద్, ఆలీం, బి. ఉమారాణి, మహాలక్ష్మి, కె లావణ్య, పునందాస్, కల్పన, వినోద, మాధవి, విజయలక్ష్మి, సంధ్య కరుణ, శైలజ, అనూష, ఫరియా, టి. లావణ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్‌లకు ఒరింటేషన్ ట్రేనింగ్

● పూర్తి చేసుకొని ధ్రువీకరణ పత్రం అందుకున్న చిన్నకోర్పోల్ గ్రామ సర్పంచ్ బానోతు అనిత- బద్రునాయక్





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లో తెలంగాణ గ్రామీణభివృద్ధి సంస్థ వారు ఏర్పాటు చేసిన నూతన సర్పంచ్ లకు గీసుకొండ మండలం గంగాదేవి పల్లి లో ఒరియేంటేషన్ శిక్షణ కార్యక్రమం 5 రోజులనుండి పూర్తి చేసుకొని జరుగుతున్న నేపథ్యంలో శిక్షణ ముగింపు జరిగింది. ఈ సందర్భంగానూతన సర్పంచ్ శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రం అందుకున్న చిన్న కోర్పోల్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ బానోతు అనిత -భద్రు నాయక్ మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

● నెక్కొండ మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రాపాక కిరణ్ కుమార్



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రెడ్యానాయక్ తండ గ్రామపంచాయతీ పరిధి ఎస్టి కాలనీలో పౌర హక్కుల దినోత్సవం ఉపసర్పంచ్ ఆంగోత్ దర్గి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా నెక్కొండ మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రాపాక కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగ పరచుకోవాలని, ప్రశ్నించి రాజ్యాంగ ఫలాలను పొందాలని, అంబేద్కర్ ఆలోచన విధానం, ఆశయాలను కొనసాగించాలని, మహిళలు,మహిళా సంఘాలు ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం పొంది సమాజాభివృద్ధికి దోహదపడాలని,గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచుకోవాలని, అంటరానితనం, కుల వివక్షత నిర్మూలన కొరకు నిరంతరం పాటుపడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా నిలువాలన్నారు, అనంతరం పౌర హక్కుల ప్రతిజ్ఞ చేయడం జరిగినది, కులవివృక్షత వ్యతిరేకం, అంటరానితనం నిర్మూలనలో భాగంగా సమానత్వం కొరకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది ఘనంగా సన్మానించడం జరిగినది,ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఆర్ రాజ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నజ్మా బేగం, వరంగల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అండ్ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాశీకాల యాదగిరి, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ కే రాజేష్, అంగన్వాడి టీచర్ బి అనసూర్య, జిపిఓ గుండేటి కొమ్మాలు, ప్రైమర్ స్కూల్ హెచ్ఎం ఎండి అఫ్రీన్, వివో ఏ ఆర్ రంజిత్, ఏ ఈ వో రఘుపతి,వార్డ్ నెంబర్లు ఆంగోతు శ్రీను, ఆంగోతు చంద్రు, ఆంగోతు మమత,,గ్రామ పంచాయతీ సిబ్బంది ఆంగోతు శ్రీను, ఆంగోతు లింగన్న గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరైనారు.

## దళితులపై దాడులు చేస్తే సహించేది లేదు "!!!

● అగ్రవర్ణ చేతిలో దాడికి గురైన మొండి కత్తి లింగయ్య కుటుంబాన్ని పరామర్శించిన దళిత సంఘాలు



**తొలి అక్షరం/మిర్యాలగూడ ఫిబ్రవరి 28:** మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ కు చెందిన మొండి కత్తి లింగయ్య సతీమణి జానకమ్మ గత 15 రోజుల క్రితం తనకిష్టమైన కుక్కని రోడ్డుమీద తీసుకొని పోతుండగా పది రోజుల మీ కుక్క వల్ల ఇబ్బంది ఎదురైతుందని జానకమ్మ మీద గొడవ దిగారు. ఆ గొడవ పెద్దగా మారి మొండి కత్తి లింగయ్య జానకమ్మల మీద అగ్రవర్ణాలైనా జొన్నలగడ్డ స్వప్న రెడ్డి, కొత్త శీను దంపతులు కులం పేరుతో దూషిస్తూ దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో జానకమ్మ తీవ్రంగా గాయపడ్డారు. మొండి కత్తి లింగయ్య తక్షణమే పోలీస్ స్టేషన్ కెళ్ళి కేసు పెట్టారు. తదుపరి రోజుల్లో బిక్కుబిక్కుమంటూ భయపడుతూ. తరుణంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న దళిత సంఘ నాయకులు అంతా మేమున్నామంటూ శనివారం లింగయ్య కుటుంబాన్ని పరామర్శించారు. మొండి కత్తి లింగయ్య కుటుంబాన్ని ఏం జరిగినా ఊరుకునేది లేదు అని దళిత సంఘ నాయకులంతా అండగా ఉన్నారు. ఈ కేసు మీద డిఎస్పి వీళ్లంతా త్వరగా విచారించి వాళ్లకు తగినంత శిక్ష వేయాలని. దళిత సంఘ నాయకులు కోరారు. లేనిపక్షంలో మా దళితుల పవర్ ఏంటో చూపిస్తామంటూ.. సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు కత్తుల సూర్యనారాయణ. దైద సత్యం మాదిగ, మచ్చ ఏడుకొండలు మాదిగ, తలకొప్పుల సైదులు మాదిగ, మచ్చ శీను మాదిగ, ఉంగరాల వెంకటయ్య. సురేష్. శీను. తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల ద్వారానే హక్కులు సాధించగలం

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఫిబ్రవరి 28:** పోరాటాల ద్వారానే హక్కులు సాధించగలమని ఎన్ పి ఆర్ డి వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు వాగ్రె బాలకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం జిల్లాలోని సాలార్ తండాలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మగౌ 2010 ఫిబ్రవరి 21. 22 తేదీలలో ఛీూ=ణ ఏర్పడిందని అన్నారు. వికలాంగుల హక్కులను పరిరక్షణ కోసం పోరాడుతూనే చట్టాలు సంక్షేమ పథకాలు అమలు కోసం పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా వికలాంగులకు చట్టబద్ధంగా రావాల్సిన హక్కులను సాధించాలని వికలాంగుల ఐక్యత్యగా ఉండాలని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత వికలాంగుల చట్టాలను కాలరాస్తుందని అన్నారు. వికలాంగుల కోసం దేశవ్యాప్తంగా ఉన్న నేషనల్ పాలసీ పరిరక్షణ చట్టం వంటి వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాదాస్, నరేష్, కురవి మండలం కార్యదర్శి రడం సారయ్య, సభ్యులు అడ్డూరి వెంకన్న, ఉప్పలయ్య, మహేష్, గీత, కే రాంబాయి, వెంకన్న, జి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# నిరీక్షణకు ముగింపు పడేనా?

- ఉగాది వేళ 'నామినేటెడ్' యోగం దక్కేనా?
- తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో...



**తొలి అక్షరం/ఖమ్మం ఫిబ్రవరి28:** బానోత్ విజయబాయి పేరు వినబడగానే ఒక పోరాట పటిమ కలిగిన నాయకురాలు కనిపిస్తారు. 2014 నుండి నేటి వరకు ఆమె రాజకీయ ప్రస్థానం ఎన్నో మలుపులు, అంతకు మించిన ఆశలు, మరెన్నో నిరాశల మధ్య సాగుతోంది. తాజాగా ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయనున్న నామినేటెడ్ పదవుల జాబితాలో ఆమె పేరు ఉంటుందా? లేదా? అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. **దశాబ్ద కాలపు రాజకీయ పోరాటం** విజయబాయి రాజకీయ ప్రయాణం ఒడిదుడుకులతో కూడుకున్నది:2018 ఎన్నికలు: సిపిఐ అభ్యర్థిగా (కాంగ్రెస్, టిడిపి మద్దతుతో) పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. ఓడినా ప్రజల్లోనే ఉంటూ తన బలాన్ని చాటుకున్నారు. **కాంగ్రెస్‌లో చేరిక:** 2023లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో వైరా టికెట్ హామీతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కానీ, సమీకరణాల వల్ల చివరి నిమిషంలో టికెట్ చేజారింది. **వరుస నిరాశలు:** ఆ తర్వాత జరిగిన ఎంపీ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు, మరియు మొన్నటి కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పదవి.. ఇలా ప్రతిసారీ ఆమె పేరు పరిశీలనలోకి రావడం, చివరి క్షణంలో నిరాశే ఎదురవ్వడం ఆమె అనుచరులను కలచివేస్తోంది. **పొంగులేటి మాట నిలబడుతుందా?** విజయబాయి రాజకీయ భవిష్యత్తుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండగా ఉంటారన్న నమ్మకం ఆమె అభిమానుల్లో బలంగా ఉంది. గతంలో ఇచ్చిన హామీలు నెరవేరకపోయినా, ఈసారి ప్రభుత్వం అధికారంలో ఉండటం, నామినేటెడ్ పదవుల పంపకం జరుగుతుండటంతో ఆమెకు సముచిత స్థానం దక్కుతుందని ఆశిస్తున్నారు."పార్టీ కోసం, ప్రజల కోసం దశాబ్ద కాలంగా కష్టపడుతున్న నాయకురాలికి ఈ ఉగాది అయినా కొత్త వెలుగులు నింపాలి. ఆమె నిబద్ధతకు గుర్తింపు దక్కాల్సిన సమయం ఆసన్నమైంది." – అభిమానుల ఆకాంక్ష. **ఉగాదిపైనే అందరి కళ్లు!** కొత్త ఏడాది (ఉగాది) కానుకగా ప్రకటించబోయే కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో విజయబాయికి చోటు దక్కుతుందా? పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం జరుగుతుందని అధిష్టానం చెబుతున్న మాటలు ఆమె విషయంలో నిజమవుతాయా? అనేది వేచి చూడాలి. ఎన్నో త్యాగాలు చేసిన విజయబాయికి ఈసారి నామినేటెడ్ పదవి దక్కితేనే ఆమె రాజకీయ పోరాటానికి ఒక సార్థకత చేకూరుతుందని ఖమ్మం రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.


# డ్రైవర్లకు కంటిచూపే అత్యంత కీలకం: జిల్లా ఎస్పీ డా. శబరీష్






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఫిబ్రవరి 28:** వాహనాలను నడిపే ప్రతి డ్రైవర్‌కు స్పష్టమైన కంటిచూపు అత్యంత అవసరమని, కంటిచూపు లోపాలు రోడ్డు ప్రమాదాలకు ఒక ప్రధాన కారణమని జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్‌లో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా అగర్వాల్ హాస్పిటల్ సౌజన్యంతో లారీ, ఆటో, డీసీఎం, గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డా. శబరీష్ కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, డ్రైవర్లు తమ కంటి చూపును తరచుగా పరీక్షించుకోవడం ద్వారా కంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగం, నిర్లక్ష్యపు ర్యాష్ డ్రైవింగ్‌ను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. అలాగే వాహనాలలో అధిక లోడ్‌తో ప్రయాణించడం ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు. ప్రత్యేకంగా లారీ డ్రైవర్లు ఎక్కువ దూరం వాహనాలు నడిపే డ్రైవర్లు నిద్రమత్తు వచ్చినప్పుడు వెంటనే వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో ఆపి కొంతసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత మాత్రమే ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు. అలసటతో లేదా నిద్రమత్తులో వాహనం నడపడం తీవ్రమైన ప్రమాదాలకు కారణమవుతుందని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ జర్నలిస్టులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్లను పంపిణీ చేశారు. డిఎస్పీ అడ్మిన్ గంద్రతి మోహన్,కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు క్రాంతి కిరణ్, రమేష్ బాబు, కరుణాకర్, నరేష్ మరియు పోలీస్ సిబ్బంది, డా. అగర్వాల్స్ వైద్య సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు







**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 28:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భముగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల షాద్ నగర్ లో సైన్స్ పై అవగాహన, ఆసక్తి పెంచడానికి ఉపన్యాస, వ్యాసరచన, నమూనా తయారీ, చర్చా కార్యక్రమం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ కమల మాట్లాడుతూ... కాంతి పరిక్షేపణమును కనుగొన్నందుకు గుర్తుగా సైన్స్ దినోత్సవం నిర్వహిస్తున్నారని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ పాలాది శ్రీనివాసులు మాట్లాడుతూ.. నేటి సైన్స్ రేపటి సాంకేతికతకు మూలము, పేద కుటుంబంలో పుట్టినప్పటికీ ఉన్నత స్థానమును చేరుకున్న సివి రామన్ ను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత స్థానమునకు చేరుకోవాలని తెలిపారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ కు అధ్యక్షుడిగా, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కు ఫౌండర్ డైరెక్టర్ గా, పని చేశాడని ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనురాధ,సుస్మిత, స్వాతి, చామంతి అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన

- పాల్గొన్న కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 28:** షాద్‌నగర్ పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ మరియు పరివార దేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. స్థానిక భక్తులు, సేవలాల్ మహారాజ్ అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ మహోత్సవంలో కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని సేవలాల్ మహారాజ్ విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సేవలాల్ మహారాజ్ సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచిన మహానుభావుడని, ఆయన బోధనలు సమాజంలో ఐక్యత, నీతి, సేవా భావం పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేద మంత్రోచ్చారణల మధ్య, సంప్రదాయ పూజా కార్యక్రమాలతో విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, కులపెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతం చేశారు.

# పరీక్ష కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలి





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఫిబ్రవరి 28:** పరీక్ష కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 25 తేదీ నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని కలెక్టర్ శనివారం జిల్లాలోని మరిపెడ, బయ్యారం మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీలు చేసి పరీక్ష సరళిని పరిశీలించారు,పరీక్షలు జరుగుతున్న తీరును స్వయంగా, సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, త్రాగునీరు అందించాలని సూచించారు, సీసీ కెమెరాల ద్వారా నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో (18) పరీక్ష కేంద్రాల ద్వారా మొదటి సంవత్సరం 4158, రెండవ సంవత్సరం 4129, మొత్తం 8287 విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,ఈ రోజు (3822) మంది పరీక్షలకు హాజరు కాగా, (65) మంది గైజరయ్యారు. ఇప్పటికే పరీక్షల నిర్వహణపై ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ, సమావేశాలు నిర్వహించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసామని, ప్రతీ కేంద్రానికి చీఫ్ సూపర్డెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్, ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష జరిగే సమయాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడంలో యంత్రాంగం పూర్తిస్థాయిలో ముందుకు సాగుతుందని ఆమె తెలిపారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్.మదర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# సేవాలాల్ బోధించిన సూత్రాలు నేటికీ ఆదర్శప్రాయం: ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్

## షాద్‌నగర్‌లో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 28:** ఆధ్యాత్మిక గురువు, బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు, విగ్రహాల ప్రతిష్టపన కార్యక్రమాలు షాద్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శంకర్, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. అనంతరం చందు నాయక్ మీడియాతో మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ బోధించిన సూత్రాలు నేటికీ సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని కొనియాడారు. బంజారా సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను తొలగించి, వారిని చైతన్యవంతులను చేయడంలో సేవాలాల్ మహారాజ్ పాత్ర మరువలేనిదని గుర్తుచేశారు. జీవహింసకు వ్యతిరేకంగా, పర్యావరణ పరిరక్షణ కోసం ఆయన చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా సేవాలాల్ జయంతిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారికంగా ప్రకటించారాని, మా ఆరాధ్య దైవాన్ని గుర్తించి మాకు అన్నివిధాలా ప్రోత్సహం అందజేసిన ఆయనకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. పార్టీలకు అతీతంగా ఈ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువకులు బంజారా సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవాలాల్ మహారాజ్ మూల విరాట్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# లబ్దిదారులకు డబల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలు పంపిణి

- 20వ వార్డు కాంగ్రెస్ నాయకులు వారి చేతులమీదుగా అందజేత




**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 28:** 20 వ వార్డు మెహెందికర్ లావణ్య, ఫారజానా ఎండీ అయూబ్ ఖాన్ లబ్ధిదారులకు 20 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతులమీదుగా డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు హార్శ్యం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ కౌన్సిలర్ దకన్నా మనిషి, మేకల వెంకటేష్,మన్నే రవి,ఎవి శ్రీధర్ వర్మ, వాసు, శంకర్, మోహిద్దీన్, అజీజ్, అలీ, శ్రీనివాస్, జఫ్ఫార్, అయూబ్ తదితరులు పాలొగొన్నారు.

# చలో కరీంనగర్ తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సదస్సును విజయవంతం చేద్దాం



**తొలి అక్షరం :వలిగొండ, ఫిబ్రవరి 28:** వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ శ్రీనివాస్ పిలుపుమేరకు మార్చి 1వ తేది ఆదివారం నిర్వహించే కృతజ్ఞత సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను హామీలను అమలుపరిచేందుకు ప్రభుత్వం ఒక కమిటీని వేస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతగా కృతజ్ఞత సభను ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సభకు 33 జిల్లాల తెలంగాణ ఉద్యమకారులు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి కార్యదర్శి కదిరేని స్వామి జిల్లా సాంస్కృతిక శాఖ కన్వీనర్ మల్లశీ వెంకటేశం కొండూరు శ్రీరాములు కన్నెకంటి శ్రీనివాసచారి పాల్గొన్నారు.

# కొత్తూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఫ్యూచర్ సిటీ సిపి సుధీర్ బాబు




**తొలి అక్షరం/కొత్తూర్, ఫిబ్రవరి 28:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు పోలీస్ స్టేషన్‌ను ఫ్యూచర్ సిటీ సిపి సుధీర్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ ప్రాంగణం,రికార్డ్ రూమ్,స్టేషన్ రైటర్ రూమ్, రిసెప్షన్ సెంటర్ వంటి విభాగాలను పరిశీలించి,వాటిని చక్కగా నిర్వహించుకోవాలని సూచించారు. నేరాల రేటు,రోడ్డు ప్రమాదాలు,చోరీ కేసులు, నమోదైన కేసుల పురోగతిపై ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డిసిపి సిహెచ్ శిరీష,ఏసీపీ ఎస్ లక్ష్మి నారాయణ,సీఐ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- వెలిజర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ పిలుపు
- బాల్య వివాహ విముక్తి రథం, పోస్టర్ ఆవిష్కరణ



**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 28:** వెలిజర్ల గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలనకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ బాల్య వివాహ విముక్తి రథాన్ని ప్రారంభించి, పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం సభ్యులు, మహిళలు, పెద్దలు, యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... పిల్లల బంగారు భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికల విద్య మధ్యలోనే ఆగిపోతుందని, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, వారి ఆత్మవిశ్వాసం దెబ్బతింటుందని తెలిపారు. సమాజం అభివృద్ధి చెందాలంటే బాల్యవివాహాలు పూర్తిగా నిర్మూలించాల్సిందేనని స్పష్టం చేశారు. గ్రామ గ్రామాలకు వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ విముక్తి రథం ఉపయోగపడుతుందని తెలిపారు. 18 ఏళ్లు నిండక ముందే అమ్మాయికి, 21 ఏళ్లు నిండక ముందే అబ్బాయికి వివాహం చేయడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం బాల్యవివాహం చేయడం శిక్షార్హమైన నేరమని గుర్తుచేశారు. రాష్ట్రంలో బాల్య వివాహాల కేసులు నమోదవుతున్న నేపథ్యంలో, పురోహితులు, పాస్టర్లు, ఖాజీలు సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. మైనర్ బాలికల వివాహం కోసం ఎవరైనా సంప్రదిస్తే వారికి చట్టపరమైన సమస్యలు, అనర్థాలు వివరించాలని సూచించారు. అవసరమైతే వెంటనే ఐసీడీఎస్ అధికారులు, చైల్డ్‌లైన్ సేవలకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మనమందరం కలిసికట్టుగా పనిచేస్తేనే బాల్యవివాహాల మూలాలను నిర్మూలించగలం. అవగాహనే అసలైన ఆయుధమని సర్పంచ్ పేర్కొన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి స్కూల్‌లో సైన్స్ ఫేర్ కార్యక్రమం

- ప్రత్యేక ప్రతిభ కనబర్చిన విద్యార్థులు
- ముఖ్య అతిథిగా పాఠశాలల డైరెక్టర్ ఏం.ఏ.సత్తార్





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 28:** షాద్ నగర్ పట్టణంలో కృష్ణవేణి స్కూల్ లో యాజమాన్యం ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో సైన్సు ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఏం. ఏ. సత్తార్ మరియు జోనల్ మేనేజర్ అబ్దుల్ వహీద్ పాల్గొన్నారు.. వారు మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ వల్ల పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన పెంచుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని,భావితరాల పిల్లలకు టెక్నికల్ గా సైన్స్ ఫెయిర్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. అంతేకాక తమకు తెలియని అనేక అంశాలను కూడ విద్యార్థులు తెలుకుంటారన్నారు. ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సృజనాత్మక వెలికి తీసి వారిలో విజ్ఞానం పట్ల అవగాహన కల్పించి వారిలో నైపుణ్యాలను పెంపొందించడమే సైన్స్ ఫెయిర్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. సైన్స్ ఫెర్లో పండగలు, పొల్యూషన్,ఆహారపదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలు, యాసిడ్ రైన్ సోలార్ సిస్టమ్ , జనతా ఫ్రిడ్జ్, రోబో ఇతర అంశాల గురించి విద్యార్థులు విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఎజెండా...పేదోడికి అండ

- లబ్ధిదారుల హృదయంలో ఎంతో సంతోషం... కళ్ళల్లో ఆనందం
- జయహో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న...
- ముహూర్తం కుదిరింది... డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టా చేతులకు వచ్చింది
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు





**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 28:** ఏ సమయానికి ఏ పని జరగాలో ఆ సమయానికి ఆ పని జరుగుతుందని పెద్దలు చెప్పినట్లుగా, సరిగ్గా అదేవిధంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాల పంపకం కార్యక్రమం జరిగింది. ఎన్నో ఏళ్లుగా నిరీక్షణలో ఉండి వేయికళ్లతో ఎదురుచూచిన లబ్ధిదారుల కళ్ళలో ఆనందం కనిపించగా, వారు మనస్ఫూర్తిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. చెప్పింది చెప్పినట్టుగానే చేస్తానన్నా పని చేసి చూయించి ప్రభుత్వంతో నిధులు తెప్పించుకొని పనులు పూర్తి చేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలనుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఈరోజు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. 28 వార్డులలో వార్డుకు కొంత మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ లు, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను అందజేశారు. మిగతా లబ్ధిదారులకు కూడా రెండు మూడు రోజుల్లోనే పట్టాల మంజూరు జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం

## నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైంటిఫిక్ టెంపర్ ఆవశ్యకతపై కార్యక్రమం - గొడుగు యాదగిరి



**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఫిబ్రవరి 28:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఈ సి ఐ ఎల్ కమలానగర్ లోని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో గొడుగు యాదగిరి రావు అధ్యక్షతన నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైంటిఫిక్ టెంపర్ ఆవశ్యకతపై కార్యక్రమం నిర్వహించడం జరిగింది భారతరత్న సర్ సివి రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ ప్రపంచం గుర్తించిన రోజుగా ఫిబ్రవరి 28వ తేదీన నేషనల్ సైన్స్ డే గా దేశమంతా నిర్వహించుకోవడం జరుగుతుంది. సివి రామన్ గారి చిత్రపటానికి స్ఫూర్తి గ్రూపు నాయకురాలు అనురాధ, ప్రముఖ రచయిత బంగారు ఆచార్యులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు బంగారు ఆచార్యులు మాట్లాడుతూ సర్ సివి రామన్ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు 1930 లోని సైన్స్ రంగంలో నోబెల్ బహుమతిని సాధించారని చెప్పారు సివి రామన్ కు ఇంగ్లాండ్ ప్రభుత్వం సర్ బిరుదును అందజేశారు సోవిట్ యూనియన్ ఆయనకు లెనిన్ అవార్డును అందజేశారు భారతదేశం అత్యున్నతమైన భారతరత్న అవార్డును అందించారు అని అన్నారు ఆయన చేసిన కృషి ఫలితంగా ప్రపంచం ఎన్నో నూతన ఆవిష్కారాలకు దోహద పడిందని అన్నారు అనురాధ మాట్లాడుతూ సి వి రామన్ కాంతికిరణాలపై పరిశోధన చేయుట ఫలితంగా అటువైద్యరంగం నుండి అంతరిక్ష రంగాలు వరకు ఎన్నో ఉపయోగాలు ఏర్పడ్డాయని అని అన్నారు అయితే నేటి పాలకులు మూఢనమ్మకాలు వైపుకు తీసుకువెళ్లి ప్రశ్నించే తత్వాన్ని నీరు కారుస్తున్నారని చెప్పారు గుమ్మడి హరి ప్రసాద్, నవతెలంగాణ రవి, రుక్కయ్య, యాదగిరి రావు తదితరులు ప్రసంగించారు. అనంతరం శాస్త్రవేత్తలకు జేజేలు పలుకుతూ నినాదాలు చేశారు. స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి వివిధ విద్యాసంస్థల్లో నేషనల్ సైన్స్ డే ని నిర్వహిస్తున్నారు అని అధ్యక్షులు యాదగిరిరావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాసరావు, ఎన్ శ్రీనివాస్, గౌసియా, అనురాధ, లక్ష్మయ్య, రవి, రుక్కయ్య, ఉమామహేశ్వరరావు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత అవకాశాలుగల కోర్సు 'కామర్స్'





**తొలి అక్షరం/హైదరాబాద్ ఫిబ్రవరి 28:** నేటి పారిశ్రామిక ప్రపంచంలో సరళీకృత ఆర్థిక విధానాల ద్వారా 'కామర్స్' విస్తృత అవకాశాలు గల రంగంగా ప్రాధాన్యతను సంతరించుకుందని ఉస్మానియా యూనివర్సిటి కామర్స్ విభాగం డీన్ ప్రొఫెసర్, డాక్టర్ కె. క్రిష్ణ చైతన్య అన్నారు. నారాయణగూడ లోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం కామర్జియా పేరుతో నిర్వహించిన కామర్స్ ఫెస్ట్ -2026 ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆధునిక వాణిజ్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పుల గురించి విద్యార్థులు తయారు చేసి, ప్రదర్శించిన వివిధ నమూనాలు, ప్రాజెక్టులను తిలకించి, విద్యార్థులను ఆయా ప్రాజెక్టుల గురించి ప్రశ్నించి, పలు సూచనాలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. కామర్స్ విద్యార్థులు తమ నైపుణ్యతను ప్రదర్శించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆయన సూచించారు. నేటి ఆధునిక కాలంలో కామర్స్ కోర్సులకు మంచి గుర్తింపు ఉందని, విద్యార్థులు కష్టపడి చదివి, విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొదువ లేదు అని తెలిపారు. కళాశాల చైర్మన్ డాక్టర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ కాలేజీ నాణ్యమైన విద్యకు, విద్యార్థుల ప్రగతికి ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. ప్రిన్సిపాల్ జోసెఫిన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతులకు హాజరు అయి రాబోయే పరీక్షల్లో మెరిట్ సాధించి, ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని సూచించారు. కళాశాల సెక్రటరీ శశికిరణ్ రెడ్డి మాట్లాడుతూ కాలేజీ లో విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన తరగతులకు తప్పకుండా హాజరు కావాలని, ఉద్యోగ నియామకాల కోసం చాలా బహుళ జాతీయ కంపెనీలు తమ కాలేజీకి రాబోతున్నాయని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ మధుసూదన్ ప్రసంగిస్తూ విద్యార్థులు వాణిజ్య రంగంలో వస్తున్న మార్పులను గమనించి, పరిశ్రమకు సంబంధించిన ఆధునిక అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భారత్ దర్శన్ పేరిట పలు రాష్ట్రాల సాంస్కృతిక, వాణిజ్య ప్రాముఖ్యతను తెలియ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియ చేస్తూ బి. కాం తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన పార్లమెంట్ సమావేశం ప్రదర్శన ఆహుతులను మంత్ర ముగ్ధులను హైచేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల బిఏస్.సి ఇంచార్జి సంతోష్ రెడ్డి, అధ్యాపక బృందం, అడ్మిన్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో ఎమ్మార్వో నిర్లక్ష్యం.. ప్రభుత్వ భూముల ఆక్రమణ

## అక్రమ ఇసుక తరలింపు, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ట్రాక్టర్ ఓనర్లు







**తొలి అక్షరం/ఏటూరునాగారం,ఫిబ్రవరి 28:** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో ఎమ్మార్వో నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూములు విచ్చలవిడిగా ఆక్రమణకు గురవుతున్నాయి. ఒకప్పుడు చెరువులు, ఖాళీ ప్రభుత్వ స్థలాలు ఉన్న ప్రాంతాలు నేడు అక్రమ షెడ్లతో నిండిపోయాయి. ఇసుక వేసి, సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేసి, ఇందిరమ్మ పథకం పేరుతో అక్రమంగా ఇసుక తరలిస్తూ ఈ నిర్మాణాలకు వినియోగిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ పేరుతో ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. అనుమతులు తీసుకున్నట్లు చూపిస్తూ ఇటుక , సిమెంట్ పోల్స్ తయారీ కేంద్రాలకు భారీగా ఇసుక తరలిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమ ఇసుక వ్యాపారం రోజు రోజుకూ పెరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, కూలీలను ట్రాక్టర్లలో అధిక సంఖ్యలో తరలించడం వల్ల రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ఒక్కో ట్రాక్టర్‌లో సుమారు 50 మందికిపైగా ప్రయాణిస్తుండటంతో ప్రజల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతోంది. గతంలో రొయ్యూరు సమీపంలోని గంటలగుంట ప్రాంతంలో గుత్త కోయల కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడి తీవ్ర ప్రమాదం జరిగిన సందర్భంలో సంఘటనలు ఇప్పటికీ ప్రజలను కలవరపెడుతున్నాయి. అనేక మంది ట్రాక్టర్ డ్రైవర్లు మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్నారని, లైసెన్స్ లేని డ్రైవర్లతో ట్రాక్టర్లు నడిపిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యేకంగా ఇసుక తరలించే ట్రాక్టర్ డ్రైవర్లు ఉదయం సమయాల్లో సాధారణంగా కనిపించినప్పటికీ, మధ్యాహ్నానికి మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల అవకాశాలు మరింత పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రతి ట్రాక్టర్ డ్రైవర్‌కు తప్పనిసరిగా సరైన లైసెన్స్ ఉండాలని, లైసెన్స్ లేని వ్యక్తులను డ్రైవర్‌గా నియమించకూడదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రతి ట్రాక్టర్ ఓనరు బాధ్యత వహించి లైసెన్స్ ఉన్న డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలని, లేనిపక్షంలో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడినట్లేనని హెచ్చరిస్తున్నారు.

# మహమ్మద్ గౌస్ పల్లిలో రోడ్డు ప్రమాదం... ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు







**తొలి అక్షరం/ములుగు,ఫిబ్రవరి 28:** ములుగు జిల్లా మల్లంపల్లి మండలం మహమ్మద్ గౌస్ పల్లిలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మల్లంపల్లి మండలం మమ్మద్ గౌస్ పల్లి గ్రామ పరిసరాల్లో జరిగిన ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన పోరిక బాలు (45) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అతని భార్య ఉన్న పోరిక సునీత (42) తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉండగా, స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం ఆమెను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. స్థానికుల వివరాల ప్రకారం, రోడ్ క్రాస్ చేస్తుండగా అతివేగంగా వచ్చిన కారు బైక్‌ను ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో సరైన హెచ్చరిక సూచిక బోర్డులు లేకపోవడం కూడా ఒక కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆ ప్రాంతంలో తరచూ వాహనాలు వేగంగా వెళుతున్నాయని, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఘటన సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. కారు డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంతో నందిగామ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తొలిసారి రంజీ ట్రోఫీ కైవసం చేసుకున్న జమ్ముకశ్మీర్



**• 67 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ట్రోఫీ కైవసం**

జమ్ముా కశ్మీర్ రంజీ టీమ్ చరిత్ర సృష్టించింది. 67 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తొలి రంజీ ట్రోఫీని కైవసం చేసుకుంది. శనివారం కర్ణాటకతో ఫైనల్ మ్యాచ్ డ్రాగా ముగియడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన జమ్ముా కశ్మీర్‌ను విజేతగా ప్రకటించారు. 1959-1960లో రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేసిన జమ్ముా కశ్మీర్.. తన 67 ఏళ్ల దేశవాళీ చరిత్రలో రంజీ ట్రోఫీ ఫైనల్ చేరడం.. గెలవడం ఇదేతొలిసారి. ఈ చరిత్రాత్మక క్షణాల్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రత్యక్షంగా వీక్షించారు. జమ్ముా కశ్మీర్ క్రికెట్ మాజీ డైరెక్టర్, బీసీసీఐ ప్రెసిడెంట్ మిథున్ మన్హాస్ ఈ మ్యాచ్‌ను తొలి రోజు నుంచే దగ్గరుండి చూశాడు. 2025-26 సీజన్‌లో తొలి మ్యాచ్ నుంచి బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన జమ్ముా కశ్మీర్.. ఫైనల్లోనూ కర్ణాటకను మట్టికరిపించింది. కర్ణాటకలోని హుబ్లి వేదికగా జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జమ్ముా కశ్మీర్ 584 పరుగులు భారీ స్కోర్ చేసింది. శుభమ్ పుండిర్(121) సెంచరీతో రాణించగా.. యవెర్ హసన్(88), కెప్టెన్ పరాస్ డొగ్రా(70), అబ్దుల్ సమద్(61), వధావన్(70), సాహిల్ లోత్రా(72) హాఫ్ సెంచరీలతో రాణించారు. కర్ణాటక బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(5/99) ఐదు వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం కర్ణాటక 93.3 ఓవర్లలో 293 పరుగులకు ఆలౌటైంది. మయాంక్ అగర్వాల్(266 బంతుల్లో 21 ఫోర్లతో 160) ఒంటరి పోరాటం చేయగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఆకీబ్ నబీ(5/54) ఐదు వికెట్లు తీయగా.. సునీల్ కుమార్(2/51), యుధ్వీర్ సింగ్(2/55) రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం జమ్ముా కశ్మీర్ రెండో ఇన్నింగ్స్‌లో 342/4 స్కోర్ వద్ద డిక్లేర్ ఇవ్వడంతో ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో కర్ణాటక కెప్టెన్ డ్రాకు అంగీకరించాడు. దాంతో టోర్నీ రూల్స్ ప్రకారం తొలి ఇన్నింగ్స్‌లో 291 పరుగుల ఆధిక్యాన్ని సొంతం చేసుకున్న జమ్ముా కశ్మీర్‌ను విజేతగా ప్రకటించారు. బారుముల్ల ఎక్స్‌ప్రెస్ ఆకిబ్ నబీ 60 వికెట్లతో జమ్ముా కశ్మీర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 10 మ్యాచ్‌ల్లో 12.56 సగటుతో అతను ఈ ఫీట్ సాధించాడు. బ్యాటింగ్‌లో 245 పరుగులు చేసిన ఆకిబ్ నబీకి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు దక్కింది. రంజీ ట్రోఫీ 2025-26లో విజేతగా నిలిచిన జమ్ముా కశ్మీర్‌కు బీసీసీఐ తరఫున 5 కోట్ల రూ.ల ప్రైజ్ మనీ అందనుంది. రన్నరప్ జట్టుకు కూడా 3 కోట్ల రూపాయల నజరానా దక్కనుంది.




# డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైన టీమిండియా

**• వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ సిద్ధం**

**• నేడు కోల్‌కతా వేదికగా వెస్టిండీస్‌తో మ్యాచ్**

**• గెలుపే ప్రధాన లక్ష్యంగా బరిలోకి ఇరు జట్లు**

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైంది. తమ ఆఖరి సూపర్-8 పోరులో భాగంగా నేటి(ఆదివారం) రాత్రి కోల్‌కతా వేదికగా జరిగే మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్లకు ఈ మ్యాచ్ క్వార్టర్ ఫైనల్ లాంటిది. ఇందులో గెలిచిన జట్టు సెమీస్ చేరనుండగా.. ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించనుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరు జట్లు గెలుపే లక్ష్యంగా సిద్ధమవుతున్నాయి. గత టీ20 ప్రపంచకప్ 2024 తర్వాత ఇరు జట్లు ఒక్కసారి కూడా తలపడలేదు. ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో టీమిండియాను చివరిసారిగా ఓడించిన ఏకైక జట్టు కూడా వెస్టిండీస్. 2023 ఆగస్టులో భారత్‌పై విండీస్ టీ20 సిరీస్ గెలిచింది. అనంతరం భారత్ ఒక్క సిరీస్ కూడా కోల్పోలేదు. గత మూడేళ్లుగా ఇరు జట్లలో చాలా మార్పులు జరిగాయి. భారత్ బలం రెట్టింపు అవ్వగా.. వెస్టిండీస్ కూడా పటిష్టంగా మారింది. ఈ మెగా టోర్నీలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన జట్టుగా వెస్టిండీస్ ఉంటే.. ఆ జట్టు కంటే 3 సిక్స్‌ల తక్కువతో రెండో స్థానంలో టీమిండియా ఉంది. అయితే బలబలాల పరంగా టీమిండియానే హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. విండీస్ కంటే భారత బౌలింగ్ విభాగం బలంగా ఉంది. మిస్టరీ స్పిన్‌తో పాటు వరల్డ్ క్లాస్ పేస్ బౌలర్లు ఉన్నారు. అయితే తమదైన రోజున విండీస్ ఆపడం ఎంత పెద్ద జట్టుకైనా కష్టం. ఈ కీలక పోరుకు టీమిండియా ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రత్యర్థి జట్ల ఆఫ్ స్పిన్ మంత్రానికి చెక్ పెట్టేందుకు సంజూ శాంసన్ బరిలోకి దించుతూ టీమిండియా మేనేజ్‌మెంట్ రచించిన వ్యూహం ఫలించింది.




# గవాస్కర్ వరల్డ్ కప్ ఫేవరెట్ల లిస్టులో కనిపించని భారత్

టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుతున్న కొద్దీ అంచనాలు పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా వర్గాల్లో పెను సంచలనం రేపుతున్నాయి. ఈసారి కప్పు గెలిచే ఫేవరెట్ జట్ల జాబితా నుంచి ఆయన టీమిండియాను పూర్తిగా పక్కన పెట్టేశారు. భారత్ సెమీఫైనల్ రేసులో ఉన్నప్పటికీ, టైటిల్ నెగ్గే సత్తా మాత్రం ప్రస్తుతానికి ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లకే ఉందని గవాస్కర్ కుండబద్దలు కొట్టారు. సొంత గడ్డపై జరుగుతున్న టోర్నీలో భారత్‌కు మద్దతు ఇవ్వకుండా, గవాస్కర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత సూపర్ 8 పరిస్థితులను గమనిస్తే.. భారత్, వెస్టిండీస్ జట్లు సెమీస్ బెర్త్ కోసం హోరాహోరీగా పోరాడుతున్నాయి. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరగబోయే భారత్-వెస్టిండీస్ మ్యాచ్ సెమీస్ దిశగా అత్యంత కీలకం కానుంది. అయితే గవాస్కర్ మాత్రం సౌతాఫ్రికా, ఇంగ్లాండ్ జట్ల బౌలింగ్, బ్యాటింగ్ డెప్త్ చూసి ముగ్ధులయ్యారు. ముఖ్యంగా సౌతాఫ్రికా ఈ టోర్నీలో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా దూసుకుపోతోంది. గ్రూప్ దశలో కెనడా, ఆఫ్ఘనిస్థాన్, న్యూజిలాండ్ వంటి జట్లను ఓడించి, సూపర్ 8లో భారత్, వెస్టిండీస్‌లపై కూడా విజయం సాధించి సెమీస్‌లో పాగా వేసింది. ఇక ఇంగ్లాండ్ జట్టుపై గవాస్కర్ ప్రశంసలు కురిపిస్తూ.. ఆ జట్టులో స్పిన్, పేస్ బౌలింగ్ విభాగం చాలా పటిష్టంగా ఉందని అభిప్రాయపడ్డారు.



# అక్షర్ పటేల్, అర్ష్‌దీప్‌లపై నెటిజన్ల ఆగ్రహం

టీమిండియా స్టార్ క్రికెటర్ రింకూ సింగ్ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొన్న వేళ, సహచర ఆటగాళ్ల ప్రవర్తన ఇప్పుడు సోషల్ మీడియాలో పెను దుమారం రేపుతోంది. లివర్ క్యాన్సర్‌తో పోరాడుతూ రింకూ తండ్రి ఖాన్‌చంద్ సింగ్ శుక్రవారం (ఫిబ్రవరి 27) కన్నుమూశారు. తండ్రి మరణ వార్త విన్న వెంటనే రింకూ సింగ్ చెన్నైలో ఉన్న జట్టును విడిచిపెట్టి, తన స్వగ్రామమైన అలీగఢ్‌కు చేరుకుని అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఒకవైపు రింకూ పుట్టెడు దుఃఖంలో ఉంటే, మరోవైపు భారత జట్టులోని కీలక ఆటగాళ్లైన అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్‌లు విమానంలో సరదాగా జోకులు వేసుకుంటూ రీల్స్ చేయడం అభిమానులకు తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. చెన్నైలో జింబాబ్వేతో మ్యాచ్ ముగించుకున్న భారత జట్టు, తదుపరి మ్యాచ్ కోసం కోల్‌కతాకు విమానంలో బయలుదేరింది. ఈ ప్రయాణంలో అక్షర్ పటేల్ తన స్నాప్‌చాట్ ఖాతాలో ఒక వీడియోను పోస్ట్ చేశాడు.



# ఉత్కంఠ పోరులో ఇంగ్లాండ్ విజయం

**• సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు • 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ పై విజయం • కివీస్ సెమీఫైనల్ అవకాశాలు సంక్లిష్టం**

సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు చేసింది. తాజాగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో గ్రూప్ 2లో సెమీస్ రేసు ఇంకా ఆసక్తికరంగా మారింది. కివీస్ నిర్దేశించిన 160 పరుగుల టార్గెట్‌ను ఇంగ్లాండ్ 6 వికెట్లు కోల్పోయి 19.3 ఓవర్లో ఛేదించింది. టామ్ బంటన్ (33 పరుగులు) రాణించాడు. విల్ జాక్స్ (32 పరుగులు), రెహాన్ అహ్మద్ (19 పరుగులు, 7 బంతుల్లో) చివర్లో మెరుపులు మెరిపించడంతో ఉత్కంఠ పోరులో ఇంగ్లిష్ జట్టు విజయం సాధించింది. కివీస్ బౌలర్లలో రచిన్ 3, మ్యాట్ హెన్రీ, లాకీ ఫెర్గ్యూసన్, గ్లెన్ ఫిలిప్స్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా ఓటమితో కివీస్ సెమీఫైనల్ అవకాశాలు అత్యంత సంక్లిష్టం అయ్యాయి. సూపర్ 8లో ఒక్కో విజయం, ఓటమి (మరో మ్యాచ్ రద్దు)తో న్యూజిలాండ్ మూడు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. మరోవైపు ఈ మ్యాచ్ ఫలితంతో పాకిస్థాన్ సంతోషంగా ఉంది. కివీస్ ఓడడంతో పాక్ సెమీస్ రేస్‌లో ఉంది. రేపు శ్రీలంకతో జరగనున్న మ్యాచ్‌లో పాక్ భారీ తేడాతో నెగ్గితే సెమీస్‌కు అర్హత సాధిస్తుంది. ప్రస్తుతం కివీస్ రన్‌రేట్ ০1.390 (3 పాయింట్లు)తో ఉండగా, పాకిస్థాన్ -0.461 (1 పాయింట్) మూడో ప్లేస్‌లో ఉంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కివీస్ 20 ఓవర్లలో 159 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (39 పరుగులు), టిమ్ (35 పరుగులు) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్, విల్ జాక్స్, రెహాన్ అహ్మద్ తలో 2, లియామ్ డాసన్ 1 వికెట్ దక్కించుకున్నారు. తొలుత బౌలింగ్ అనంతరం బ్యాటింగ్‌లో అదరగొట్టిన విల్ జాక్స్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రస్తుత టోర్నీలోనే ఈ అవార్డును విల్ జాక్స్ మూడుసార్లు అందుకోవడం విశేషం. దీంతో సింగిల్ టీ20 వరల్డ్‌కప్ ఎడిషన్‌లో అత్యధికసార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్న రెండో క్రికెటర్‌గా సికందర్ రజాతో సమానంగా నిలిచాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా మాజీ ఆల్‌రౌడండర్ షేన్ వాట్సన్ టాప్‌లో ఉన్నాడు. అతడు 2012 టీ20 ప్రపంచకప్ ఎడిషన్‌లో 4 సార్లు ఈ అవార్డు అందుకున్నాడు. ఈసారి ఆయా జట్లు గతంలోకంటే భిన్నంగా ఆలోచిస్తున్నాయి. ఈ క్రమంలోనే స్పిన్నర్లతో అత్యధిక ఓవర్లు బౌలింగ్ చేయిస్తున్నాయి. ఈ మ్యాచ్‌లోనూ ఇరుజట్లు ఎక్కువగా స్పిన్ బలాన్నే ప్రదర్శించాయి. ఓవరాల్‌గా 40 ఓవర్ల మ్యాచ్ (రెండు జట్ల బ్యాటింగ్ కలిపి)లో స్పిన్నర్లే మొత్తం 31 ఓవర్లు బౌలింగ్ చేయడం విశేషం. దీంతో టీ20 వరల్డ్‌కప్‌లో ఎక్కువ ఓవర్లు స్పిన్నర్లే బౌలింగ్ చేసిన మ్యాచ్‌గా భారత్- పాక్ మ్యాచ్‌తో సమంగా నిలిచింది.

# జట్టులో చేరనున్న రింకు సింగ్



టీమ్‌ఇండియా యంగ్ క్రికెటర్ రింకు సింగ్ జట్టుతో చేరనున్నట్లు తెలుస్తోంది. అనారోగ్యంతో శుక్రవారం తన తండ్రి మరణించారు. దీంతో రింకు తన సొంత ఊరికి వెళ్లాడు. అయితే రింకు మళ్లీ జట్టుతో చేరనున్నట్లు బీసీసీఐ వర్గాలు జాతీయా మీడియాతో వెల్లడించాయి. దీంతో తండ్రి చనిపోయిన మరుసటి రోజే దేశం కోసం ఆడేందుకు సిద్ధమైన రింకుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలాంటి సందర్భంలో ఆయన కుటుంబానికి ధైర్యం ఇవ్వాలంటూ దేవుడిని ప్రార్థిస్తున్నారు. కాగా, ఇటీవల అనారోగ్యానికి గురైన రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. దీంతో రింకు రీసెంట్‌గా అత్యవసర పరిస్థితుల్లో జట్టును వీడాడు. అయితే బుధవారం సాయంత్రానికి భారత్ శిబిరంలో చేరాడు. కానీ జింబాబ్వే మ్యాచ్‌లో బరిలో దిగే ఛాన్స్ రాలేదు. అయితే శుక్రవారం తెల్లవారుజామున నొయిడాలోని ఓ ఆస్పత్రిలో ఖాన్‌చంద్ తుది శ్వాస విడిచారు. ఇవాళ మధ్యాహ్నం అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ఇక ఆదివారం భారత్ కీలక మ్యాచ్ ఆడనుంది. ఈ వరల్డ్‌కప్‌లో సెమీస్ చేరాలంటే వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో తప్పక నెగ్గాల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో రింకు జట్టులోకి వస్తున్నాడు. అతడికి తుది జట్టులోనూ చోటు దక్కే ఛాన్స్ ఉంది. కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. కొంతకాలంగా ఖాన్‌చంద్ అడ్వాన్స్‌డ్ స్టేజ్ లివర్ క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. ఇటీవల ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. గత నాలుగు రోజులుగా వెంటిలేటర్‌పై ఉన్న ఆయన శుక్రవారం ఉదయం కన్నుమూశారు. రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ కార్మికుడిగా పనిచేశారు. కొడుకు క్రికెట్‌లోకి వచ్చిన తర్వాత కూడా కొంతకాలం అదే ప్రొఫెషన్‌లో కొనసాగారు. సింపుల్‌గా ఉండేవారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే రింకు క్రికెటర్ అయ్యాక సిలిండర్ డెలివరీ ఉద్యోగం మానేయాలని తన తండ్రిని పలుమార్లు కోరాడట. కానీ, దానికి ఆయన అంగీకరించలేదు.




# రణబాలి నుంచి ఎందయ్యా సామీ సాంగ్ విడుదల

టాలీవుడ్ కొత్త జంట రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందనలకి స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇచ్చారు రణబాలి మేకర్స్. వీరిద్దరూ జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రణబాలి'. ఈ సినిమాలో విజయ్ 'రణబాలి'గా, రష్మిక 'జయమ్మ'గా నటిస్తున్నారు. ఇటీవల వివాహబంధంలోకి అడుగుపెట్టిన వీరికి చిత్రబృందం స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇస్తూ.. చిత్రంలోని రొమాంటిక్ మెలోడీ 'ఎందయ్య సామి' పాటను విడుదల చేశారు. ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ అందించిన ఈ పాట వినగానే ఆకట్టుకునేలా ఉంది. తెలుగులో 'ఎందయ్య సామి', తమిళంలో 'ఎదయ్యా సామి', హిందీలో 'ఓ మేరే సాజన్' అంటూ ఐదు భాషల్లో ఈ పాటను విడుదల చేశారు. పాటలో విజయ్, రష్మికల మధ్య కెమిస్ట్రీ మునుపటి 'గీత గోవిందం' రోజులను గుర్తు చేస్తోందని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (మమ్మీ ఫేమ్) కూడా ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం.

-----------



# హుషారు పిట్టలు నుంచి మంగళస్నానం పాట విడుదల

అన్ను మరియు వాసవి గణషన్ జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిల్మ్స్ విడుదల చేస్తుండటంతో ట్రేడ్ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన టీజర్‌కు భారీ స్పందన రాగా, తాజాగా ఈ చిత్రం నుంచి 'మంగళస్నానం' అనే హార్ట్ టచింగ్ ఎమోషనల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. పాట ఒక తండ్రి తన కూతురిని ఎంత అల్లారుముద్దుగా పెంచుకుంటారో, ఆమెపై ఎంతటి ప్రాణాన్ని పెట్టుకుంటారో అద్భుతంగా ఆవిష్కరించింది. తండ్రీకూతుళ్ల మధ్య ఉండే విడదీయలేని అనుబంధానికి ఈ గీతం అద్దం పడుతోంది. ఎస్.ఎస్. చిరంజన్ హృద్యమైన సాహిత్యం అందించగా, యోగి సురేష్ మరియు విహా తమ గాత్రంతో ప్రాణం పోశారు. చరణ్ అర్జున్ అందించిన సంగీతం ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పాట విడుదల సందర్భంగా దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 'తండ్రీకూతుళ్ల మధ్య ఉండే స్వచ్ఛమైన ప్రేమను ఈ పాటలో చూపించాం. ఈ సినిమా కేవలం యువతకే కాదు, తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక చక్కని కుటుంబ కథా చిత్రం.

# స్పిరిట్ నుంచి వివేక్ ఒబెరాయ్ లుక్ విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హై రేంజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన విలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. 'వన్ బ్యాడ్ హ్యాబిట్ ఇన్ స్పిరిట్ మోడ్' అనే ట్యాగ్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో వివేక్ ఓబెరాయ్ నోట్లో సిగార్‌తో పవర్‌ఫుల్ యాక్షన్ లుక్‌లో కనిపించారు. పోస్టర్‌ను బట్టి ఆయన ఓ డాన్ పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. అయితే అదే పోస్టర్‌లో వివేక్ పక్కన కనిపించిన యువతి ఎవరు? అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది.
ఆమె పేరు ఐశ్వర్య దేశాయ్. యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ నుంచి మార్కెటింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఇండో-అమెరికన్ నటి. బాలీవుడ్ చిత్రం 'గల్లీ బాయ్'లో నటించిన ఆమె, 'ర్యాట్ ఇన్ ద కిచెన్' అనే షార్ట్ ఫిల్మ్‌తో మంచి గుర్తింపు పొందారు. ఆ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా అవార్డు కూడా అందుకున్నారు. ఇప్పుడు 'స్పిరిట్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. పోస్టర్‌లో వివేక్‌తో కలిసి కనిపించడం వల్ల సినిమాలో ఆమెకు కీలక పాత్ర ఉన్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒక్క పోస్టర్‌తోనే ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, లుక్స్ ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించాయి.




# మార్చి 6న మృత్యుంజయ




టాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ జంటగా నటిస్తున్న ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ' ట్రైలర్ తాజాగా విడుదలై ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. 'మ్యాన్ ఆఫ్ మాసెస్' జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్ర ట్రైలర్‌ను డిజిటల్ ప్లాట్‌ఫామ్ వేదికగా విడుదల చేసి చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. సుకుమార్ శిష్యుడు శ్రీ హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీవిష్ణు క్రైమ్ బ్యూరోలో ఉద్యోగం సంపాదించలేకపోయినా, తన టాలెంట్‌తో ఒక సంక్లిష్టమైన మిస్టరీని ఛేదించే ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. 'సామజవరగమన' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ కాంబినేషన్లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై మంచి క్రేజ్ నెలకొంది. కాళ భైరవ సంగీతం, లెజెండరీ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ పనితనం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇప్పటికే 'విష్ణు విన్యాసం' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న శ్రీవిష్ణు, వారం రోజుల వ్యవధిలోనే మార్చి 6న 'మృత్యుంజయ'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ చిత్రం సస్పెన్స్ థ్రిల్లర్ ప్రియులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది

# శ్రీవారి సన్నిధిలో అడివి శేష్, మృణాల్ ఠాకూర్.. కొత్త సినిమా కోసం పూజలు

యంగ్ హీరో
అడివి శేష్, నటి మృణాల్
ఠాకూర్ జంటగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'డకాయిట్'. ఈ సినిమా ప్రమోషన్లను చిత్రబృందం ఆధ్యాత్మికంగా ప్రారంభించింది. ఇందులో భాగంగా అడివి శేష్, మృణాల్ ఠాకూర్ శనివారం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయ వస్త్రధారణలో ఆలయానికి వచ్చిన ఈ జంట, తమ సినిమా విజయవంతం కావాలని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా అడివి శేష్ మాట్లాడుతూ... "ప్రతి సినిమా ఒక నమ్మకంతో చేసే ప్రయత్నమే. ఏళ్ల తరబడి కష్టపడి ఒక సినిమాను ప్రేక్షకుల చేతిలో పెడతాం. తిరుపతిలో ఈ ప్రయాణాన్ని ప్రారంభించడం సరైనదిగా అనిపించింది. ప్రమోషన్ల హడావుడిలోకి అడుగుపెట్టే ముందు కృతజ్ఞతతో ఆశీస్సులు తీసుకోవడం మాకు ముఖ్యం" అని తెలిపారు. అంతకుముందు తన మరో సినిమా విడుదల సందర్భంగా వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని కూడా శేష్ దర్శించుకున్నారు.
ఇటీవలే 'డకాయిట్' చిత్రం నుంచి 'రూబరూ' అనే రొమాంటిక్ పాటను విడుదల చేశారు. ఈ పాట గురించి శేష్ మాట్లాడుతూ... "సినిమాలోని భావోద్వేగాలను, పాత్రల మధ్య ఉన్న సున్నితమైన సంబంధాన్ని 'రూబరూ' పాట ఆవిష్కరిస్తుంది. అందుకే ఈ పాటతో ప్రమోషన్లు ప్రారంభించాం. ఈ చిత్రాన్ని ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని వివరించారు.
'డకాయిట్' చిత్రానికి షానియేల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కీలకమైన ప్రతినాయకుడి పాత్రలో నటిస్తుండగా, ప్రకాశ్ రాజ్, సునీల్, అతుల్ కులకర్ణి, జైన్ మేరీ ఖాన్, కామాక్షి భాస్కర్ల ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. తనను మోసం చేసిన మాజీ ప్రియురాలిపై ప్రతీకారం తీర్చుకోవాలనుకునే ఒక ఖైదీ కథే ఈ చిత్రం. ప్రేమ, ద్రోహం, పగ వంటి అంశాలతో ఈ సినిమా ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది. తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించిన ఈ చిత్రానికి అడివి శేష్, షానియేల్ డియో కలిసి కథ, స్క్రీన్‌ప్లే అందించారు. ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా, త్వరలో పాన్-ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది.



# వెంకటప్ప నాయుడుగా మోహన్ బాబు




కలెక్షన్ కింగ్ డాక్టర్ మోహన్ బాబు మరోసారి వెండితెరపై తన గంభీరమైన నటనతో అలరించబోతున్నారు. అజయ్ భూపతి దర్శకత్వంలో 'శ్రీనివాస మంగపురం' అనే క్రేజీ ప్రాజెక్ట్ రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో మోహన్ బాబు పోషిస్తున్న 'వెంకటప్పయ్య నాయుడు' పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో మోహన్ బాబు లుక్ ఎంతో పవర్ ఫుల్ గా, రాజసంతో ఉట్టిపడుతోంది. గర్వం, ధైర్యం కలగలిసిన ఒక గంభీరమైన పాత్రలో ఆయన కనిపించబోతున్నారని చిత్ర యూనిట్ పేర్కొంది. 'మహాసముద్రం', 'మంగళవారం' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్న దర్శకుడు అజయ్ భూపతి, మోహన్ బాబును ఒక సరికొత్త కోణంలో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంతో సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని వెండితెరకి పరిచయం కాబోతుండగా.. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాశా థడాని హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రముఖ నిర్మాతలు అశ్వినీదత్, జెమిని కిరణ్ ఈ చిత్ర నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నాడు.

-----------